జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 2-9-2025 పేజీలు : 12

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్-01:**
వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు , వరద సహాయం పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, సీతక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు,డీ.సీ.పీ కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు , పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

మిగతా 5లో...

# వరద సహాయక చర్యలను అధికారులు
# కట్టుదిట్టంగా అందించాలి

- సీఎం రేవంత్ రెడ్డి - వరద నష్టం పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- భారీ వర్షాలు , వరద సహాయం పై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం



## వినాయక విగ్రహాల నిమజ్జన తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్-01:**
వినాయక విగ్రహాల నిమజ్జన తరలింపు సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణు, పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని 4 పట్టణ ప్రాంతాలలో నిమజ్జనం కొరకు మున్సిపాలిటీ స్థాయిలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనం ఎక్కడ జరుగుతుందో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు

మిగతా 4లో...

## రిజర్వేషన్లు అమలు పరచాలి

### మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 1,ప్రజాజ్యోతి :** జగిత్యాల పట్టణంలోని స్థానిక ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోవడానికి బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కారణం రెండు పార్టీలు నైతిక బాధ్యత వహించాలి బిజెపి బిఆర్ఎస్ పార్టీ వారు రెండు నాలుకల ధోరణి వీడి ఇప్పటికైనా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లపై పోరాడాలి బిఆర్ఎస్ బిజెపి పార్టీ ...

మిగతా 8లో...



## లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం కేటాయించాలి

### తాజా మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ

మిగతా 8లో...

# పెన్షన్ విగ్రహ దినం పాటించిన ఉద్యోగుల ఐక్య కార్య చరణ సమితి

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)**
రాజన్న సిరిసిల్ల కలెక్టరెట్ ముందు-నల్ల చొక్కా, నల్ల బ్యాడ్జిలతో ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి నిరసన చేపట్టారుటి జి ఈ జాక్ రాష్ట్ర కమిటీ నాయకులు మారం జగదీష్, ఏలూరి శ్రీనివాస రావు పిలుపు మేరకు సెప్టెంబర్ 1 నాడు అన్ని జిల్లాలలో కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు సిరిసిల్ల కలెక్టరేట్ ముందు ఉద్యోగులందరు ఉదయం 10 గంటలకు , జిల్లాలోని వివిధ సంఘాలు టీ జీవో, టి ఎన్ జి ఓ ఉపాధ్యాయ, ఉద్యోగుల, పెన్షనర్స్, కార్మిక సంఘాల తదితర నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జాక్ చైర్మన్ ఎలుసానీ ప్రవీణ్ కుమార్, కన్వీనర్ సమర సేన్, కార్యదర్శులు సయ్యద్ జబి, గాజుల సుదర్శనం గార్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచిన అంశం సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ఓ పి ఎస్ ను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు ఇప్పటి వరకు పిఆర్సి అమలు కాలేదని, డి. ఎ, పెండింగ్ బిల్లులు అలాగే ఉన్నాయని విటన్నిటిపై దశల వారీగా ఉద్యమాలు చేయడానికి రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చిందని, సోమవారం సెప్టెంబర్. 1 నుండి పెన్షన్ విద్రోహ దినంగా ప్రారంభమవుతున్న నిరసన కార్యక్రమానికి సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయానికి అనేక సంఘాల నుండి నల్ల చొక్కా లతో తరలి వచ్చారని, అదే విధంగా హైదరాబాద్ లో సోమవారం సాయంత్రం భారీ ఎత్తున నిర్వహిస్తున్న హైదరాబాద్ సభకు జిల్లా




నుండి నాయకులు పాల్గొనడానికి వెళుతున్నట్లు తెలిపారు. పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమము లో టీఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ మెట్ట శ్రీకాంత్, కోశాధికారి ఎం.డి రియాజ్ పాషా, టీ. జీ. ఒ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ జోగం రాజు,కోశాధికారి అహ్మద్ రసూల్, జాయింట్ సెక్రటరీ %దీ%. శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ. B సాగర్, మహిళ ఉపాధ్యక్షురాలు జానకి, ట్రెసా అధ్యక్షులు జయంత్ కుమార్, ఎ.ఇ.ఇ అధ్యక్షులు ఎం. వెంకట్ రెడ్డి ఎ. ఇ.వో అధ్యక్షులు లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు అనిల్, ఎ. ఎస్. వో అధ్యక్షులు సుమన్, నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు జీవన్, దేవాదాయ శాఖ ఫోరమ్ అధ్యక్షులు ఎడ్ల శివకుమార్, సభ్యులు అధ్యాపకులు. %=%. శేఖర్, గోపి,జయభారత్ రెడ్డి తదితర శాఖల అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మట్టి తరలింపుకు అవసరమైన అనుమతులు పొందాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్-01: (ప్రజా జ్యోతి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా లో రైల్వే లైన్ నిర్మాణానికి మట్టి తరలింపు అవసరమైన అనుమతులు పకడ్బందీగా పొందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన మట్టి అనుమతుల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రైల్వే లైన్ నిర్మాణం కోసం తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామం చంద్రవాగు చెరువు నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల మట్టి కేటాయింపు చేయగా ఇప్పటి వరకు 90 వేల 672 క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగిందని అన్నారు. సిరిసిల్ల లో రైల్వే స్టేషన్ నిర్మాణం, రైల్వే లైన్ నిర్మాణం కోసం సమీపంలో గల పాయింట్ నుంచి అవసరమైన మట్టి తరలింపు కేటాయింపు చేయాలని, దీనికి తగిన విధంగా



ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మట్టి తరలింపు కు తగిన విధంగా సినరేజి చార్జిలు వసూలు చేయాలని అన్నారు. నిర్దేశిత కేటాయింపుల మేరకు మాత్రమే మట్టి తరలింపు జరగాలని, అదనంగా మట్టి తరలించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారి మూర్తి కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 32 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**
ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 32 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# శ్రీకృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు



**కోనరావుపేట:సెప్టెంబర్.1(ప్రజాజ్యోతి)**
మండలంలోని కోలనూరు గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీకృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ యూత్ సభ్యులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అండర్ 17 బాలుర కబడ్డీ,ఖోఖో క్రీడా పోటీలు

**గోదావరిఖని , సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**



జోనల్ లెవెల్ పోటీలలో గోదావరి ఖని కి చెందిన విద్యార్థులు సత్తా చాటారు.ఎన్టీపీసీ జెడ్పిహెచ్ఎస్ గ్రౌండ్ లో ఇటీవల 69వ ఎస్ ఎఫ్ జీ జోనల్ లెవెల్ అండర్ 17 బాలుర కబడ్డీ,ఖోఖో క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో కాకతీయ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రతిభ చాటి పథకాలను సాధించారని కాలేజీ ప్రిన్సిపల్ ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. అంతర్గాం,పాలకుర్తి,రామగుండం మండలాల నుండి క్రీడాకారులు పాల్గొనగా కాకతీయ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు అండర్ 17 కబడ్డీ విభాగంలో సిహెచ్ ప్రణీత్,అబ్దుల్ కరీం,అండర్ 17 బాలుర ఖో ఖో విభాగంలో డి.రామ్ చరణ్,కీజర్ అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా సోమవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.ఈ నెల 8 నుండి జరుగనున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు పాల్గొంటారని ప్రిన్సిపాల్ ఈ.ఉపేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఈ టి బోయిని తిరుపతి పాల్గొన్నారు.

# వరదల సహాయం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)**



ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద సహాయక చర్యలు, నష్టాల పై సోమవారం సాయంత్రం డా. బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పి లతో వీడియో కాన్ఫరెన్స్ సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు ఈ కాన్ఫరెన్స్ కు హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కు రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇతర జిల్లా అధికారులు ఎస్పీ కార్యాలయం నుండీ ఎస్పీ మహేష్ బి గితే పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 6న గణేష్ నిమజ్జనం జరుపుకోండి

**హిందూ ఉత్సవ సమితి సిరిసిల్ల**

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)**




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 6న గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు చేపూరి శ్రీనివాస్ పేర్కొన్నారు సిరిసిల్లలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం శనివారం ఆరవ తేదీన జరుపుకోవాలని ఆదివారం చంద్రగ్రహణం ఉండటంతో విగ్రహాలను నిమజ్జనం చేయడం సరికాదని ఆయన అన్నారు పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని తొమ్మిది రోజులు వినాయక పండుగ జరుపుకొని అనంత చతుర్థి రోజున వినాయక నిమజ్జనం చేయాలని ఆయన పేర్కొన్నారు గత 50 ఏళ్ల నుంచి సిరిసిల్లలో అనంత చతుర్థి రోజునే వినాయక నిమజ్జనం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు సమావేశంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు మెరుగు సత్యనారాయణ గాజుల వేణు గుడ్ల శ్రీధర్ బైరగోని వెంకన్న గౌడ్ వేద పండితులు రేపాక రాజు శర్మ ఆడెపు హరీష్ పంతులు పాల్గొన్నారు.

# పెన్షన్ విద్రోహదినంగా నల్ల బ్యాడ్జిలతో ఉద్యోగుల నిరసన



మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):
సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ సోమవారం మంథని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ, టీఆర్ఎంఎ కమిటీ పిలుపు మేరకు భోజన విరామ సమయములో నల్ల బ్యాడ్జిలు ధరించి మంథనిలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ మినిస్టీరియల్ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రంగు రవి, ఎంపీవో సంఘం అధ్యక్షుడు వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి, ఎంపీడీఓ శశికళ, పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, సూపర్ డెంట్ సురేష్, నాగరాజు, ప్రసాద్ఆకాశ్, పోచం సంతోష్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలి

**సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు ప్రమీల**

ఎన్టిపిసి,(ప్రజాజ్యోతి),సెప్టెంబర్1:



గ్రంథాలయాన్ని వినియోగించుకుని విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సమతా గ్రంథా లయ నిర్వాహకురాలు టీచర్ ప్రమీల సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులను జ్ఞానాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయాల వైపు చైతన్యం చేసేటువంటి దిశగా సమత గ్రంథాలయ అన్నారు. ఈ లైబ్రరీని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడికి వచ్చే విద్యార్థులు చెబుతున్నారన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో ఇక్కడికి వచ్చి ఈ లైబ్రరీలో ఉన్న పుస్తకాలను చదవడం జరుగుతుందన్నారు. లైబ్రరీలో భారత రాజ్యాంగం, చరిత్ర పుస్తకాలు ,కథల పుస్తకాలు, నీతి పుస్తకాలు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పుస్తకాలు, ఇంకా చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పరిసర ప్రాంత పాఠకులు విద్యార్థిని విద్యార్థులు వచ్చి చదువుకోవాలని కోరారు

## పెద్దపల్లిలో దివ్యాంగ విద్యార్థులకు వైకల్య నిర్ధారణ శిబిరం

మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):
ఈ నెల 3న మంథని మండలానికి చెందిన ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థుల కోసం ఉచిత పరికరాల అందించేందుకు వైకల్య నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి దాసరి లక్ష్మీ తెలిపారు. అలిటంకో, సమగ్ర శిక్ష పెద్దపల్లి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో మంథని మండలంలోని 18 సంవత్సరాల లోపు దివ్యంగా విద్యార్థులు ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ఏంఇఓ లక్ష్మీ కోరారు. శిబిరానికి వచ్చే విద్యార్థులు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డ్ తీసుకెళ్లాలన్నారు. మరిన్ని వివరాలకు ఉపాధ్యాయులు శ్రీనివాస్ 9948675249, సౌజన్య 9441090692 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

# సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికే తీరని

**వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**


**చిగురుమామిడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**



చిగురుమామిడి సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)
కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి బాధాకరమని,వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డిలు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ చిగురు మామిడి మండల శాఖ కార్యదర్శి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం శ్రమించిన సుధాకర్ రెడ్డి మృతి దేశానికేతీరని లోటు అని చెప్పారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని కమ్యూనిస్టు పార్టీలో వివిధ హోదాల్లో తన సేవలు అందించారని చెప్పారు. నల్గొండ నుండి రెండుసార్లు ఎంపీగా గెలిచి రాష్ట్ర సమస్యలను పార్లమెంటులో వినిపించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ చార్జీల ఆందోళనలో సురవరం సుధాకర్ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలో ఉండి పోరాడిన మహోన్నత వ్యక్తి సుధాకర్ రెడ్డి అని,వారి సేవలు మర్చిపోలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,గూడెం లక్ష్మి,సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు తేరాల సత్యనారాయణ,నాయకులు బూడిద సదాశివ,అందె చిన్నస్వామి, పైడిపల్లి వెంకటేష్ గౌడ్,మాజీసర్పంచ్ గోలి బాపు రెడ్డి,పైడిపెల్లి శశి,తాళ్లపల్లి చిన్నచంద్రయ్య,ఎనగందుల రాజు,ఉస్మాన్ పాషా,మావురాపు రాజు,గందె కొమురయ్య,శ్రీమూర్తి సాయిరెడ్డి,బొట్ల పోచయ్య,అందె వెంకటి,చెప్యాల శ్రీనివాస్,గూళ్ల రాజు,విలాసాగరం అంజయ్య,బందెల శ్రీనివాస్,మంద ఎల్లయ్య,కయ్యం తిరుపతి,అందె తిరుపతి,అందె సంపత్, ఉత్తమ చారి,బింగి స్వామి పటేల్,రాకం అంజవ్వ,కంది వెంకన్న,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తురకకాశ హక్కుల సాధన కోసం కృషి చేస్తా

**- జిల్లా అధ్యక్షుడుగా షేక్ కాసిం ఎన్నిక - తురకకాశల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి**



చిగురుమామిడి సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)
తురకకాశ సంఘం హక్కుల సాధన కోసం కృషి చేస్తానని సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ ఖాసీం తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో కరీంనగర్ జిల్లా తురక కాశ సంఘం అధ్యక్షుడుగా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన షేక్ ఖాసీంను ఎన్నుకున్నారు. తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్ ఆదేశాల మేరకు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ తురక కాశ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడుగా షేక్ ఖాసీం,ఉపాధ్యక్షుడిగా షేక్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి గా సయ్యద్ ఆలీఫ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రచార కార్యదర్శి గా చాంద్ పాషా,గౌరవ సలహాదారుగా సయ్యద్ అబ్దుల్, కార్యవర్గ సభ్యులుగా షేక్ సర్దార్, సయ్యద్ హైదర్, షేక్ కరీం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా తురక కాశల బ్రతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆరోపించారు. తురక కాశల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అలాగే రాజకీయ సామాజిక రంగంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసీం మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తురక కాశల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ వలీ, షేక్ షాదుల్లా, కరీంనగర్ ఇంచార్జి కరీం, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అజీజ్, కరీంనగర్ జిల్లా లోని గ్రామాల తురక కాశ ప్రజలు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ స్కీమును వెంటనే అమలు చేయాలి

**సిపిఎస్ అంతం పిఆర్టియు పంతం**




ఇల్లందకుంట, సెప్టెంబర్01( ప్రజాజ్యోతి):
ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల పట్ల శాపంగా మారిన సిపిఎస్ విధానం రద్దు అయ్యేంత వరకు టి ఆర్ టి యు టి ఎస్ పోరాడుతూనే ఉంటామని ఇల్లందకుంట మండల ప్రధాన కార్యదర్శి పల్లె రాములు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినంగా పేర్కొంటూ సిపి ఎస్ రద్దు చేయాలని హైదరాబాద్ ఇందిరా పార్క్ లో తలపెట్టిన మహాధర్నా కు ఇల్లందకుంట మండల ప్రభుత్వ ఉపాధ్యాయులు తరలి వెళ్లినట్లు తెలిపారు. 2004 నుండి అమల్లోకి వచ్చిన కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ వల్ల రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ వర్గం పదవి విరమణ తర్వాత ఎలాంటి పెన్షన్ ప్రయోజనం లేని కారణంగా అన్యాయం జరుగుతుందని అన్నారు. పాత పెన్షన్ స్కీము ను వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ ఇల్లందకుంట మండల శాఖ అధ్యక్షులు కలికోట జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి పల్లె రాములు, పూర్వ అధ్యక్షులు అచ్చ మురళి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొండ సత్యం, అప్పాల అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్ముల శంకర్, ఆ రెల్లి రవికుమార్ , మండల అసోసియేట్ అధ్యక్షులు భూపతి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, వరికోలు శ్రీనివాస్ మొదలైన ఉపాధ్యాయులు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్దగల ధర్నా చౌకలో పాల్గొన్నారు..

# నానో యూరియాను రైతులు పెద్ద ఎత్తున వినియోగించాలి

## పెద్దపల్లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ -01:** ప్రస్తుతం యూరియా కోరుతూ ఉన్న నేపథ్యంలో వానాకాలం సీజన్ లో రైతులు నానో యూరియా ను పెద్ద ఎత్తున వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సౌకర్యార్థంగా ఉండేందుకు యూరియా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ధర రూ.250 ఉన్న యూరియాను రూ.150 రూపాయలకే ఇప్పించేలా (సుమారు 75 రూపాయలు తగ్గింపు) చేయడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత వానాకాలం సీజన్ లో ప్రభుత్వము యూరియా బస్తాలు అధికంగా సరఫరా చేసినప్పటికీ కొంత మంది రైతులు ముందస్తు కొనుగోలు చేసి నిల్వ చేసుకోవడం వల యూరియా కొరత ఏర్పడుతుందని అన్నారు. రైతులు డిఏపి పొటాష్ ఎరువులు వాడకుండా యూరియా నే విపరీతంగా వాడుతు న్నారని, దీని వలన పంట, నేల మరియు వాతావరణము ఏర్పడుతుందని, యూరియా బస్తాలు వేసేటప్పుడు పొలం బురద పదను ఉండాలని, కాని అందరు అందరి రైతులు పొలంలో నీరు ఉన్నప్పుడే యూరియా చళ్ళుతున్నారని, ఇలా చల్లడం వలన, మొక్కకు నత్రజని పోషకం అందక పోవడం తో ఇక రైతు విపరీతమైన డోస్ పెంచి వాడుతున్నారని కలెక్టర్ తెలిపారు.వరిలో ఒక ఎకరానికి నాలుగు నుంచి ఐదు బస్తాలు వాడుతున్నారని, ఇది చాలా ప్రమాదకరమైన విషయమని అన్నారు. యూరియాను అందరూ అధిక మొత్తంలో వాడడం ముందస్తుగా కొనుగోలు చేసుకోవడం వల్ల కృత్రిమ ఏర్పడి చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యూరియా కొరత సమస్య పరిష్కారానికి ఉత్తమమైన మార్గమే నానో యూరియా( ద్రావ రూపంలో ఉంటుంది )వాడకమని, దీన్ని పంట పై బాగా ఆకులు తడిసెటట్లుగా పిచికారి చేస్తే సరిపోతుందని, చేతి పంపు /పవర్ స్ప్రేయర్ తో గాని డ్రోన్ తో గాని పిచ్చికారి చేసుకోవచ్చు మెల్లగా ఎక్కువ రోజులు పని చేసి అధిక దిగుబడులు ఇస్తుందని అన్నారు.వరిలో రెండో డోసు, మూడో డోసు కొరకు ఈ నానో యూరియా వాడి మంచి ఫలితాలు పొందవచ్చని, జిల్లాలో ప్రభుత్వ చోరువతో ఇట్టి నానో యూరియాం ఎమ్ ఎల్ బాటిల్లు 150 రూపాయలకే లభిస్తుందని, కావున ఇఫ్కో నానో యూరియా వాడి అధిక దిగబడులు పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వినాయక విగ్రహాల నిమజ్జన తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్-01:** వినాయక విగ్రహాల నిమజ్జన తరలింపు సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణు, పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని 4 పట్టణ ప్రాంతాలలో నిమజ్జనం కొరకు మున్సిపాలిటీ స్థాయిలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనం ఎక్కడ జరుగుతుందో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ లో ఇటీవల జరిగిన దుర్ఘటన దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న పెద్ద నిమజ్జన పాయింట్లు వద్ద అవసరమైన బ్యారికేడ్ల, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మధ్య నిషేధం కట్టు దిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 3 షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రెయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం క్రెయిన్ లు సిద్ధంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈత గాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్టు వివరాలు తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, టీవీ కేబుల్ లను సరి చేయాలని అన్నారు.డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ,నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే ప్రారంభించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 2500 విగ్రహాలు, మంచిర్యాల నుంచి మరో 2 వేల విగ్రహాల వరకు గోదావరి బ్రిడ్జిపై వస్తాయని అంచనా ఉన్నట్లు తెలిపారు.నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే మద్యం విక్రయాలను కంట్రోల్ చేయాలని, అబ్కారీ శాఖ అధికారులు బెల్ట్ షాపుల సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మేకానిక్ అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసిపి లు , సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లండన్‌లో తెలుగు విద్యార్థుల వినాయక నిమజ్జనం



**మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** గణపతి నవరాత్రుల సందర్భంగా లండన్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న తెలంగాణ ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులు గత ఆరు రోజులు గణపతికి పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. సోమవారం అన్న ప్రసాద వితరణ చేసిన అనంతరం గణపతిని ఊరేగింపుగా పాటలు పాడుతూ, భజన చేస్తూ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మంథనికి చెందిన కంది అక్షయ్ రెడ్డి, త్రినాధ్, ఆకాష్, చరణ్, కావేరి, సాయి, ప్రేమ్, శ్రీకాంత్, నవీన్ లు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద తనిఖీలు



**చొప్పదండి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలంలోని గణేష్ మండపాల వద్ద సోమవారం జిల్లా బీడీ టీం ద్వారా పోలీసులు యాంటీ సబొటేజ్ తనిఖీలు నిర్వహించారు. మండపాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ తనిఖీలు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. రాత్రులలో వాలంటీర్లు మండపాలలోనే నిద్రించాలని, నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవా లని సూచించారు. కాగా చొప్పదండి పట్టణ పాత బస్టాండ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో కుంకుమ పూజ నిర్వహించారు. 50వ వార్షికోత్సవ సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# మండల స్థాయి క్రీడా టోర్నమెంట్ సెలెక్షన్లు

**ఇల్లందకుంట,సెప్టెంబర్01 (ప్రజాజ్యోతి):**



ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సెప్టెంబర్ 2,3 తేదిలలో మండల స్థాయి క్రీడా టోర్నమెంట్, సెలెక్షన్స్ నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి రాములు నాయక్ , ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. ఖోఖో, కబడ్డి, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు 14, 17 ఏళ్ల బాలబాలికల కోసం జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు..

# పాత ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలి

**జమ్మికుంట, సెప్టెంబర్ 01( ప్రజాజ్యోతి):**



సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి సిపీఎస్ విధానాన్ని అమలు చేయడం వల్ల పెన్షన్ విధానాన్ని కోల్పోతున్నామని నిరసిస్తూ విధులు సమయం పూర్తి అయ్యాక సోమవారం శాంతి యుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ వాణి, వార్డు ఆఫీసర్ లక్ష్మీ నారాయణలు మాట్లాడుతూ 2004 యాక్ట్ ప్రకారంగా కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిస్ చేయడం వల్ల పెన్షన్ స్కీమ్ విధానాన్ని తాము కోల్పోతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, శ్రీనివాస్, టీ పి బి ఓ దీపిక, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు పలువురు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు

చొప్పదండి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):



చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ శరత్ మ్యాక్స్ విజన్ ఆసుపత్రి సౌజన్యంతో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్, ఎక్సలెంట్ హై స్కూల్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 100 మందికి పరీక్షలు నిర్వహించగా 30 మందికి కళ్ళద్దాలు అవసరం అని నిర్వాహకులు తెలిపారు. వీరిని తదుపరి పరీక్షలకై హాస్పిటల్ కి రెఫర్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజియన్ చైర్మన్ జితేందర్, ప్రోగ్రాం చైర్మన్ రాజేష్ పవార్, అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ, కార్యదర్శి సిరిపురం రాజు, జిల్లా కో ఆర్డినేటర్ పెద్ది లక్ష్మీకాంతం, మల్లేశం, సభ్యులు ఇప్పనపల్లి రాజేశం పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**నిజామాబాద్ సొసైటీలో యూరియా కోసం బారులు తీరిన రైతులు**



కోనరావుపేట: సెప్టెంబర్.1(ప్రజా జ్యోతి)

అన్నం పెట్టే రైతన్నకు ప్రజా ప్రభుత్వంలో యూరియా కొరకు తిప్పలు తప్పడం లేదు తెల్లవారుజామునే యూరియా కొరకు క్యూలో నిలబడుతున్నారని యూరియా కొరత రోజురోజుకు ఇబ్బందులు పడుతున్నామని యూరియా ఉన్న సొసైటీలో యూరియా కొరకు రైతులు పక్క గ్రామాల నుండి సొసైటీ దగ్గరికి వెళ్లిన లాభం లేకుండా పోయిందని రైతులు వాపోయారు తెల్లవారి జామున వెళ్లి గంటల కొద్ది క్యూలో నిల్చున్నా తీరా తమ లైన్ వచ్చేసరికి యూరియా అయిపోవడం లేదా అనుకున్న దానికంటే తక్కువ దొరకడంతో గ్రామాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అందులో భాగంగా ఈరోజు మండలంలోని నిజామాబాద్ సొసైటీలో యూరియా ఇస్తున్నారని తెలిసే సరికి రైతులు కూడా పెద్ద ఎత్తున వేకువ జాము నుండి సొసైటీ వద్ద బారులు తీరారని యూరియా మళ్లీ దొరుకుతుందో లేదో అని ఆందోళనలో తోపులాటల పడుతూ ఇబ్బందులు పడుతున్నారని నిజామాబాద్ సొసైటీకి మూడు వందల బస్తాలు రాగా ఒక్కొక్క రైతుకు రెండు బస్తాల చొప్పున ఇవ్వడంతో సరిపోక మిగతా రైతన్నలు నిరాశతో వెనుతిరిగిపోయమని ఆవేదన వ్యక్తం చేశారు

## అలోక్ పాఠశాల గణపతి నిమజ్జనం

మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):



మంథని అలోక్ పాఠశాలలో కొలువుదీరిన ఊరేగింపుగా వెళ్లి గోదావరి నదిలో సోమవారం నిమజ్జనం చేశారు. స్కూల్ విద్యార్థులు ఏకరూప దుస్తులు ధరించి గణపతి నిమజ్జనం ఉత్సవంగా నిర్వహించారు. గణపతి విగ్రహాన్ని మంథని పురవీ ధుల్లో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ తమ్మిశెట్టి రాజేందర్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్, రమేష్, సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా అందించాలి

- సీఎం రేవంత్ రెడ్డి - వరద నష్టం పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- సెప్టెంబర్ నెలాఖరు లోపు డిజాస్టర్ ఫండ్ యూసి సమర్పించాలి
- 24×7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- భారీ వర్షాలు , వరద సహాయం పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్-01: వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు , వరద సహాయం పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, సీతక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు,డి.సి.పీ కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు , పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల మరమ్మతులకు గురైన పంచాయతీ రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. విపత్తుల కారణంగా జరిగిన మానవ ప్రాణ నష్టం, పశువుల ప్రాణ నష్టం కు అందించే పరిహారం సైతం డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు వినియోగించాలని సీఎం అధికారులకు తెలిపారు. వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు రాష్ట్రం వద్ద అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారని, గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి మరింత సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరు వరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు యూసీ లను సమర్పించాలని సీఎం ఆదేశించారు. గతంలో వరదల సమయంలో పాడైన రోడ్ల మరమ్మత్తు పనుల కు ఖర్చు చేసిన నిధులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద నమోదు చేస్తూ వివరాలు అందించాలని సీఎం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆగస్టు నెలలో కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల ఎకరాల పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా లభించిందని, వీటికి పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఆగస్టు నెలలో కురిసిన వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో 720 కోట్ల విలువ గల 1009 కిలో మీటర్ల ఆర్%డ%బీ రోడ్లు, 11 కోట్ల విలువగల జాతీయ రహదారులు, 374 కోట్ల విలువగల పంచాయతీరాజ్ రోడ్లు, 32 కోట్ల 73 లక్షల విలువ గల విద్యుత్ శాఖ పరికరాలు దెబ్బతిన్నాయని అన్నారు.సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద సహాయక చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్దరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం 4124 కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని అన్నారు. జాతీయ రహదారి 44 కు చాలా చోట్ల పెద్ద డ్యామేజీ జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ,సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం రామగుండం అధ్యక్షులుగా సతీష్

గోదావరిఖని , సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)

నాయి బ్రాహ్మణ సేవా సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులుగా మందపెల్లి సతీష్ ఎన్నికయ్యారు.సోమవారం గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా కొలిపాక అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సతీష్



మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కుల బంధువుల అభ్యున్నతి కోసం తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నాయి బ్రాహ్మణ సామాజిక అవసరాల దృష్ట్యా స్వల్పంగా ధరలు పెంచుస్తున్నామని,ఈ ప్రాంతం లోని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

# సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డులో రవీందర్ సేవలు మారువలేనివి

## సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు ఆర్డీ జ్యోతి కుమార్

**జమ్మికుంట, సెప్టెంబర్01(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధీనంలో పనిచేస్తున్న సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సంస్థలో పనిచేసిస్తున్న ఉద్యోగ విరమణ పొందిన వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన కొల్లూరి రవీందర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఆ శాఖ రీజినల్ డైరెక్టర్ జ్యోతి కుమార్, ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ ఓబులేసు అన్నారు. కొల్లూరి రవీందర్ పదవీవిరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అథితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ దంపతులను తోటి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులు పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా సంస్థలో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఉద్యోగి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఏడీ గోపాల్ రావు కరీంనగర్ జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర,



శ్రీరాములపేటకు మాజీ సర్పంచ్ కొల్లూరి సంధ్యబాబురావు, గుండేడు మాజీ సర్పంచ్ చికిలే లక్ష్మణరావు, రెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ మాడ విజేందర్ రెడ్డి, బంధుమిత్రులు దేవునూరి కుమారస్వామి, సాంబశివరావు, శంకర్ రావు, రాజేశ్వర్ రావు, ఎడవల్లి సంజీవ రెడ్డి, రామారావు, శ్రీరామ్ సంపత్ అర్చన, శివాజీ, సంతాజీ శ్రీనివాసరావు, శ్రీరాంమూర్తి, తిరుపతిరావు, పాల్గొన్నారు.

# రాయల్ యూత్ అసోసియేషన్ 5వ వార్షికోత్సవంలో అన్నదానం




**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రాయల్ యూత్ అసోసియేషన్ వారు 5వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పురోహితులు రాచర్ల హనుమాన్ల శర్మ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని టీమ్ రైడర్ యూత్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. అనంతరం పాల్గొన్నవారందరికీ పెద్ద ఎత్తున అన్నప్రసాదం వితరణ చేశారు. ఇక బీసీ కాలనీలోని మహిళలు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కుంకుమ పూజలు నిర్వహించి, వినాయకునికి 18 రకాల ఫలహారాలను సమర్పించారు.

# మళ్లీ మంథనిలో యూరియా కోసం రైతుల ధర్నా

**మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** మళ్లీ మంథనిలో యూరియా కోసం రైతుల ధర్నా చేపట్టారు. మంథని మండలంలో యూరియ కష్టాలు నేటికి తీరకపోవడంతో రైతులు ప్రతిరోజు రోడ్డు ఎక్కవలసిన దుస్థితి ఏర్పడింది. శుక్రవారం మంథని పాత పెట్రోల్ బంక్ వద్ద రాస్తారోకో చేసిన రైతులు సోమవారం మంథని ప్రధాన చౌరస్తా లో ధర్నాకు దిగారు. ఇప్పటికే మూడు దఫాలుగా యూరియాను పంపిణీ చేశారు. అయినప్పటికీ పంటలకు సరిపడా యూరియా అందించడం లేదని ఆరోపిస్తూ రైతులు ధర్నా చేసారు. రైతులు నిరసన తెలిపిన ప్రతి సారి పోలీసులు సమన్వయంతో వ్యవహరించి రైతులకు సర్దిచెప్పి పంపిస్తున్నారు. రైతులు ధర్నా చేపట్టడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మంథని సీఐ రాజుగౌడ్ రైతులకు సర్దిచెప్పి పంపించారు.



# సీఎం, మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం

**కోనరావుపేట: సెప్టెంబర్.1(ప్రజా జ్యోతి)** సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల ఫోటోలకు పాలాభిషేకం చేశారు. తమ ఎన్నో ఏళ్ల కల కాంగ్రెస్ ప్రభుత్వంతో నెరవేరిందని, తమ గ్రామానికి తారు రోడ్డు వేసి మా ఊరికి రవాణా సౌకర్యం కల్పించడం ఆనందంగా ఉందని గ్రామస్తులు సంబరాలు చేసుకున్నారు. కోనారావుపేట మండలంలోని మారుమూల గ్రామమైన మంగళపల్లి గ్రామానికి గత ఇరవై ఏళ్లుగా తారు రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. గత ప్రభుత్వాలతో, నాయకులతో ఎన్నోసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో తమ గ్రామానికి తారు రోడ్డు వేసినందుకు గ్రామస్తులందరి తరపున సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్ నాగభూషణం జిల్లా నాయకులు రుక్మిణి,భాస్కర్ రావు, గంగయ్య బాలరాజు, ప్రభాకర్ సురేష్, మల్లేశం, సుంకరి రెడ్డి నారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్ వెంటనే రద్దు చేయాలి

# ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి



**జమ్మికుంట, సెప్టెంబర్01( ప్రజాజ్యోతి):** సిపిఎస్ స్కీమ్ వెంటనే రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. జమ్మికుంట మండల వనరుల కేంద్రం ఎదుట భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీ లతో నిరసన వ్యక్తం చేశారు. కార్మిక వర్గాలకు పెన్షన్ పథకం రద్దు చేయడం ద్వారా రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. 2004 తర్వాత నియామకం కాబడిన ఉద్యోగులందరికీ కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల నడ్డి విరుస్తున్నాయి. 30 సంవత్సరాలు పైన సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ అందించకపోవడం ప్రభుత్వాలకు సిగ్గుచేటని ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి సి.పి.ఎస్ రద్దు చేసి ఓ. పి. ఎస్ ను పునరుద్ధరించాలని ఉద్యోగ సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరినారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు దబ్బెట రవీందర్, పురుషోత్తం మూర్తి, మిడుదల నాగరాజు, రజాక్, సమ్మయ్య, దేవరాజ్, శ్రీనివాస్,మహేందర్, కరుణాకర్‌రెడ్డి, రజని, వైశాలి, హరీష్, వెంకటేశ్వర్లు, తిరుపతి పాల్గొన్నారు.

# ఇల్లందకుంట మండల ఫిషర్ మెన్ అధ్యక్షుడిగా పిట్టల సతీష్ నియామకం

## జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్

**ఇల్లందకుంట,సెప్టెంబర్ 01( ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండల ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పిట్టల సతీష్ ను నియమించినట్లు జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్ తెలిపారు. సోమవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో సీతంపేట గ్రామానికి చెందిన పిట్టల సతీష్ మండల ఫిషర్మెన్ అధ్యక్షుడి గా నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి మల్లేష్ మాట్లాడుతూ... మండల కేంద్రంలో ఫిషరిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అన్నారు. మండల కేంద్రంలో గల అన్ని గ్రామాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు సతీష్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైస ఎల్లయ్య, తుపాకుల ఐలకొమరయ్య, కట్ల కుమారస్వామి, బురుగుల రాజు ,పాశం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు..



# ధ్వంసమైన రహదారులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని వినతి

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):**



ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో అకాల వర్షాల కారణంగా ధ్వంసమైన రహదారులను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖ డిఈ శ్రీనివాస్ అధికారికి స్థానిక నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మానక కుమార్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిడ్ మానేరు వద్ద అమరవీరుల స్థూపానికి బిఆర్ఎస్ నేతల ఘన నివాళి

### తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)



రాజన్న సిరిసిల్ల జిల్లా మిడ్ మానేరు వద్ద బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్త లు అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లివిగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ఎల్లారెడ్డిపేట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మిడ్ మానేరు నిండిన సందర్భంగా గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కోతుల దాడిలో పత్తి చేను పంట ధ్వంసం

కోనరావుపేట: సెప్టెంబర్.1(ప్రజాజ్యోతి)



కోతుల దాడిలో పత్తి చేను పంట ధ్వంసమైంది. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన దొడ్డ చంద్రయ్య రెండు ఎకరాల్లో పత్తిపంటను సాగు చేశాడు. సోమవారం కోతుల మంద ఒక్కసారిగా పంటపై దాడి చేయడంతో సుమారు 20 గుంటల్లో పత్తి పంట ధ్వంసం అయింది. ప్రతి ఏటా కోతుల దాడితో పంటలు ధ్వంసం అవుతున్నాయని, దీంతో దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కోతుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## కోనరావుపేట యువతికి ఓయూ పీహెచ్డీ పట్టా




కోనరావుపేట: సెప్టెంబర్.1(ప్రజాజ్యోతి)

కోనరావుపేటకు చెందిన యువతి ఓయూ పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొందారు. కోనరావు పేట మండల కేంద్రానికి చెందిన మాధాల సంయుక్త ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వకేషన్ లో గవర్నర్ జిష్ణుదేవ్, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి నారాయణ, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, అశోక్ కుమార్ చేతుల మీదుగా పీహెచ్డీ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. సంయుక్త అత్యున్నతమైన పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొందడం మండలానికి గర్వకారణం అని, భవిష్యత్తులో అమ్మాయిలు ఉన్నత విద్యను చదివేందుకు మార్గదర్శకంగా నిలిచారని మండల నాయకులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.మహిళలు దేశం గర్వించదగ్గ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని ఆమె పేర్కొన్నారు

# ఆధ్యాత్మికంగా ప్రతి ఒక్కరు నడవాలి

### కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి

మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):

ఆధ్యాత్మిక బాటలో ప్రతి ఒక్కరు నడవాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాకతీయ పాఠశాలలో పూజలు అందుకున్న గణపతిని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో గణేష్ ని ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యంగా ప్రతి ఒక్కరు పండుగలు నిర్వహించుకోవాలని ప్రశాంతమైన వాతావరణంలో ఒకరికొకరు గౌరవించుకోవాలని ఆయన అన్నారు. ప్రతి కార్యక్రమంలో ఆటంకాలు ఉంటాయని ఆటంకాలు లేకుండా విఘ్నేశ్వరుని పూజిస్తారని ఆయన పేర్కొన్నారు. పిల్లలంతా ఎంతో భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం కిరణ్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి ప్రవంతి, పావని, కంది బాలమణి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం లక్ష కోట్లు దోసుకోడానికే కట్టారు: కాంగ్రెస్ నేతలు

### మిడ్ మానేరు నిండింది శ్రీరామ్ సాగర్ నీళ్లతోనే




ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు లక్ష కోట్లు దోసుకోడానికే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని కాంగ్రెస్ నాయకులు రొడ్డ రామచంద్రం, ఎడ్ల రాజ్‌కుమార్ ఆరోపించారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రొడ్డ రామచంద్రం మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాలతో మిడ్ మానేరు శ్రీరామ్ సాగర్ నీటితో నిండిందని, అయితే దాన్ని కాళేశ్వరం నీళ్లతో నిండిందని బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్యపెడుతున్నారని, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎమ్మెల్యే కేటీఆర్ చెప్పిన మాటలకే జిల్లా నాయకుడు సుభాష్ ప్రెస్ మీట్‌లో పునరావృతం చేశారని ఆరోపించారు. "సుభాష్ నీకు నిజంగా ధైర్యం ఉంటే వాహనంలో తీసుకెళ్లి చూపిస్తా ం ఇవి కాళేశ్వరం నీళ్లా, కాదా అని చూపిస్తావా?" అంటూ ఆయన సవాల్ విసిరారు. గత పది సంవత్సరాలుగా సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ చేసినదల్లా ఇసుక లారీలు ఆపితే దళితులను ఇబ్బందులకు గురిచేయడమేనని రామచంద్రం తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎడ్ల రాజ్‌కుమార్ మాట్లాడుతూ, మిడ్ మానేరు నిండింది వర్షాల వల్ల వచ్చిన శ్రీరామ్ సాగర్ నీళ్లతోనని, అయితే బిఆర్ఎస్ నేతలు కాళేశ్వరం గొప్పలు చెప్పడం దారుణమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతిసారీ కాంగ్రెస్‌పై లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. "ప్రజలే ఇప్పటికే బిఆర్ఎస్‌ను గత ఎన్నికల్లో పాతాళంలోకి తొక్కారు" అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ భాయ్, నాయకులు వంగ మల్లారెడ్డి, బందారి బాలరెడ్డి, కదిరే శ్రీనివాస్ గౌడ్, మధు యాదవ్, గంట బుచ్చ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

కోనరావుపేట: సెప్టెంబర్.1(ప్రజాజ్యోతి)



మండలంలోని పల్లిమక్త గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆవరణలో నీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలోని వినాయక మండపంలో మాజీ ఉపసర్పంచ్ జిన్న అనిల్ఏఅనూష కుటుంబ సభ్యులు వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఛాయిస్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు


కోరుట్ల సెప్టెంబర్ 01 ప్రజాజ్యోతి ప్రతినిధి

కోరుట్ల పట్టణ డైమండ్ చౌరస్తా దగ్గర ఛాయిస్ షాపింగ్ మాల్ ని సోమవారం ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు ఈ సందర్భంగా ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులు జువ్వాడి బ్రదర్స్ ని శాలువాలతో సన్మానించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులకు స్వీట్ లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మాజీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఏ ఆర్ అక్బర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఛాయిస్ షాపింగ్ మాల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



# సహస్ర దీపాలంకరణ మహా పూజ

## వినాయకుని ఆశీర్వాదంతో యువతలో సనాతన స్ఫూర్తి



**గొల్లపల్లి, సెప్టెంబర్ 01, ప్రజా జ్యోతి**
గొల్లపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలో 2025 సంవత్సరపు వినాయక చవితినవరాత్రుల సందర్భాన్ని పురస్కరించుకుని సంఘ సభ్యులు సనాతన సాంప్రదాయాల వెలుగులో విశిష్టంగా నిలబెట్టే కార్యక్రమం ఘనంగా జరిపారు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, ప్రముఖ సామాజిక సేవకుడు, ఆధ్యాత్మిక పునరుజ్జీవన కర్త అనంతులభూమయ్యానాయకత్వంలో నిర్వహించిన సహస్ర దీపాలంకరణ మహా పూజ సనాతన ధర్మ సౌందర్యాన్ని మళ్లీ వెలుగులోకి తెచ్చింది గణపతి బాప్పాకు నవగ్రహ పూజతో పాటు సహస్ర దీపాలంకరణను అనుసంధానించడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆచార విశ్వాసాల గొప్పతనాన్ని వివరించే ఒక ఆధ్యాత్మిక వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది. సనాతన ధర్మం ప్రకారం అగ్ని అనేది దేవతలనోటిగాభావించబడుతుందిదీపం వెలిగించడం కేవలం ఒక ఆచారం కాదు, అది జ్ఞానానికీ, పవిత్రతకీ, అంతరాంతర శాంతికీ ప్రతీక ఈ సహస్ర దీపాలంకరణ అంటే ఒకే దీపాన్ని కాక, వేలు సంఖ్యలో దీపాలను ఒకే ప్రాంగణంలో వెలిగించి భగవంతుని ముందు సమర్పించడం దీని ద్వారా మనలోనిఅజ్ఞానాంధకారంతొలగిపోగా, సత్య జ్ఞానం వెలుగులు విరజిమ్ముతాయి అని అన్నారు వినాయకుని ముందు దీపాలను సమర్పించడం వల్ల విఘ్నాలు తొలగిపోతాయి,దారిసుల భమవుతుంది అనుకున్న కార్యాలు సాఫల్యం పొందుతాయి. ఈ సందర్భంలో నవగ్రహ పూజకు విశేష ప్రాముఖ్యత చేకూరింది సూర్య, చంద్ర, మంగళ, బుధ, గురు, శుక్ర, శని, రాహు, కేతు గ్రహాలను శాంతింపజేయడానికి చేసిన ఈ పూజలో సహస్ర దీపాలంకరణ ఒక యజ్ఞంలా ప్రతిఫలించింది. ప్రతి దీపం ఒక గ్రహానికి అర్పణ అయినట్లుగా భావించబడింది దీనితో పూజలో పాల్గొన్నవారికి ఆధ్యాత్మిక శక్తి సమకూరింది తదుపరి అనంతుల భూమయ్య మాట్లాడుతూ "సనాతన ధర్మం కేవలం ఆచార సంప్రదాయాల పరిమితి కాదు, అది యువతలో మానసిక శక్తి, ఆధ్యాత్మిక స్ఫూర్తి, సమాజ సేవా దృక్పథాన్ని నింపే జీవన తత్త్వం. సహస్ర దీపాలంకరణలో వెలిగించే ప్రతి దీపం ఒక యోధునిలా చీకటిని పారద్రోలిజ్ఞానజ్యోతినిప్రసరింపజేస్తుంది. మనయువతఈసంప్రదాయాన్ని అర్థం చేసుకుంటే, భవిష్యత్తులో సమాజానికి ఆధ్యాత్మిక నాయకులుగా నిలుస్తారు అని అన్నారు. ఈ దీపాల మహోత్సవంలో అనేకమంది విశ్వాసులు పాల్గొని వినాయకుని దయను పొందారు. ప్రత్యేకంగా యువతరం భక్తితో పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రాణ ప్రతిష్ట చేసినట్టయింది. ఆర్యవైశ్య భవన్ ప్రాంగణం వెలుగులతో కళకళలాడింది సహస్ర దీపాలంకరణలో వెలిగించిన దీపాలు అక్కడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత విశిష్టంగా తీర్చిదిద్దాయి. సనాతన ధర్మం ప్రకారం దీపం వెలిగించడం అనేది కేవలం దేవుడిని పూజించడం మాత్రమే కాదు, అది మన అంతరంగంలో ఆత్మస్ఫూర్తిని వెలిగించడం. ఈ సహస్ర దీపాలంకరణ ద్వారా యువతరంలో విశ్వాసం, భక్తి, ధర్మబోధ అనే మూడు పునాదులను బలంగా నిలబెట్టడం జరిగింది. భవిష్యత్తు తరాలకు సనాతన ధర్మాన్ని అందించాలన్న ఆర్యవైశ్య సంఘం తపన ఇక్కడ స్పష్టంగా కనబడింది. ఈ విధంగా వినాయక చవితి నవగ్రహ పూజలో సహస్ర దీపాలంకరణ ఒక విశిష్ట సాంప్రదాయ ప్రకాశం అవగా, అనంతుల భూమయ్య వంటి దూరదృష్టి కలిగిన సనాతన ధర్మసేవకుల ఆధ్వర్యంలో ఈ మహోత్సవం గొల్లపల్లి పట్టణానికి ఒక గుర్తింపు లాంటి ఆధ్యాత్మిక ఘట్టమైంది.

# లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం కేటాయించాలి

## తాజా మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ




సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ను కలిసి జగిత్యాల పట్టణంలో తేదీ 2025 ఆగస్టు 30 రోజున వార్డు సభలు వార్డులలో నిర్వహించి డబల్ బెడ్రూం లబ్దిదారుల పేర్లను వార్డు ఆఫీసర్లు వివరించడం జరిగింది. ఇందులో గతంలో డబల్ బెడ్రూం ఎంపిక పూర్తయిన తరువాత తిరిగి మళ్ళీ కొంత మంది దరఖాస్తు దారుల ఎంక్వైరీ చేయడం జరిగింది. వారి పేర్లు తిరిగి మళ్ళీ ఒక్కసారి మీసేవ ద్వారా దరఖాస్తు అవకాశం కల్పించగ అప్పుడు అప్లై చేసుకున్న వారి ఎంక్వైరీ చేయడం జరిగింది. వారికి సంబందించిన పేర్లు కూడ శనివారం రోజు నిర్వహించిన వార్డు సభ లిస్ట్ లో ఒక్కటి కూడ రాలేదు, డబుల్ బెడ్రూం ఇంటి కింద కోల్పోయిన వారికి ఇప్పటికి రెండు సార్లు ఎంక్వైరీ చేయడం జరిగింది. ఈ లబ్దిదారుల పేర్లు కూడ ఇవ్వలేదు శనివారం 1084 దరఖాస్తులు ఎంక్వైరీ చేసిన అదికారులు కొంత మంది దరఖాస్తు దారుల ఇంటికి వెళ్ళకుండా కేవలం ఫోన్ చేసి వస్తున్నామని చెప్పి ఇంటికి వెళ్ళి ఎంక్వైరీ చేయలేదు ఈ రకంగా అర్హులైన 100%. ఉన్న వారికి కూడ పేర్లు రాలేదు. వార్డు సభలలో కేవలం అబ్దిదారుల పేర్లు ఇవ్వటం జరిగింది. కాని, అబ్దిదారులకు అనర్హులుగా ఎందుకు ప్రకటించారనే వివరాలు కల్గిన లిస్టులు మాకు ఇవ్వకపోవడంతో మేము వారికి ఎందుకు అనర్హులో చెప్పలేక పోతున్నాము కావున ఆ లిస్టును మాకు ఇవ్వగలరు. ఇందిరమ్మ స్థలాలు డబుల్ బెడ్రూం కింద పోయిన వారి అర్హుల జాబితాను ప్రకటించ గలరని మనవి. గతంలో రెండు సార్లు ఎంక్వైరీ చేసిన వారి వివరాలు లేనట్లయితే తిరిగి వారి ద్వారా అప్లికేషన్ లు స్వీకరించి వెంటనే ఎంక్వైరీ చేయించి లబ్దిదారుల ఎంపిక చేపట్టాలని జగిత్యాల పట్టణ డబల్ బెడ్రూం లబ్ధిదారులకు కేటాయించాలి అని తాజా మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ అన్నారు.

## గణనాథని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల సెప్టెంబర్ 01 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కోరుట్ల పట్టణ భీముని దుబ్బ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం గణనాథని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా భీముని దుబ్బా యూత్ సభ్యులు జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు మధు, ఏంబేరీ నాగభూషణం, రమేష్ ,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ ,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు అమలుపరచాలి

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి




**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 1,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణంలోని స్థానిక ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోవడానికి బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కారణం రెండు పార్టీలు నైతిక బాధ్యత వహించాలి బిజెపి బిఆర్ఎస్ పార్టీ వారు రెండు నాలుకల ధోరణి వీడి ఇప్పటికైనా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లపై పోరాడాలి బిఆర్ఎస్ బిజెపి పార్టీ వారు శాసనసభలో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవిధంగా మాట్లాడారు దానికి కట్టుబడి రిజర్వేషన్ అమలు కావడానికి తోడ్పడాలీ ఒకవేళ బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగినట్లయితే హిందూ బీసీలకు 36.2% ముస్లింలకు 5.8 శాతం రిజర్వేషన్ అమలులోకి వస్తుంది 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లుకి ఆమోద ముద్ర వేయవలసిన బాధ్యత గవర్నర్ పైన ఉన్నది కాలేశ్వరం అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణకు అప్పగించిన నిర్ణయాన్ని హర్షిస్తున్నాను.సిట్ లేదా సిబిసిఐడి విచారణకు అవకాశం ఉన్నప్పటికీ అవి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే సంస్థలు. పారదర్శకత కోసం వాటిని వాడకుండా సిబిఐకి అప్పగించడం రాష్ట్ర ప్రభుత్వ నిజాయితీని సూచిస్తుంది.రాజకీయ కక్షపూరిత నిర్ణయం తీసుకోవాలనుకున్నా సిట్ లేదా సిబిసిఐడి కి అప్పగించే అవకాశం ఉండేది. కానీ అపోహలకు తావు లేకుండా పారదర్శకత కోసం సిబిఐకు అప్పగించడం హర్షణీయమని భావిస్తున్నాను.

## ప్రాజెక్టులు కట్టడమే పాపమా ?నీళ్లు ఇవ్వడమే నేరమా

**ఎనీళ్లు తెచ్చిన వాళ్ల మీదనే నిందలు వేస్తున్నారు.**

**ఎజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతిః**



కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా గాను టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం రోజు బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల నియోజకవర్గం కొరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో కలిసి రాజేశ్వరరావు పేట పంప్ హౌస్ వద్ద కాళేశ్వరం నీళ్లతో తెలంగాణ తల్లికి జలాభిషేకం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపూరిత ప్రభుత్వం, అబద్దాలకోరు ప్రభుత్వం లో ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకొని తెలంగాణ జాతిపిత అయినటువంటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని తిట్టడం కేసీఆర్ ని బద్నం చేయడం లక్ష్యంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు ఒక జీవనాధారం అని ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని అన్నారు.బిడు బారిన భూముల నేలను తడిపి సిరిల పంటలు పండుతున్నాయి అంటే అది కాళేశ్వరం ప్రాజెక్టు వల్లనే అని అన్నారు.ఏడ్చే రైతుల కన్నీళ్లు తుడిచిన ప్రాజెక్టు కాళేశ్వరం అని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన కేసీఆర్ ని ఏ విధంగానైనా బదనం చేయాలని కాళేశ్వరం పిసి ఘోష్ కమిషన్ పేరిట అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.మేడిగడ్డ బ్యారేజ్ లో ఒక్క పిల్లర్ కుంగితేనే రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.రాజుల కాలంలో యుద్ధాలు జరిగాయి దండయాత్రలు జరిగాయి రాజ్యాలు ఆక్రమించుకున్నారు సంపదను కొల్లగొట్టారు కానీ జలాశయాలను ధ్వంసం చేయలేదు ప్రజాపాలనాన్ని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజరిక పాలన కంటే ఘోరంగా ఉంది అని అన్నారు.తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని తెలంగాణ మళ్లీ ఆంధ్ర పెత్తందారుతనం చేయాలని చూస్తున్నాడు. ఆనాడు గోదావరి లో నెత్తురు పారుతే నేడు జల కళ సంతరించుకోవడం రేవంత్ రెడ్డి జీర్ణించుకోవడం లేదు అని అన్నారు.మూర?పు ఆలోచనలు అన్నీ బంద్ చేసి ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి చేసి పాలనపై దృష్టిపెట్టాలని అన్నారు. తెలంగాణలో కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేయడం ఎవరి తరాం కాదు అని అన్నారు.పార్టీలకు అతీతంగా రైతులందరూ కలిసి రేవంత్ రెడ్డికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వనికి త్వరలోనే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర రావు సాయి రెడ్డి దరిశెట్టి రాజేష్ దశరథ్ రెడ్డి జగన్ రావు నగేష్ భాస్కర్ రెడ్డి మహిపాల్ రెడ్డి ఆనంద్ రావు బర్కం మల్లేష్ తెలు రాజు సుమన్ గౌడ్ అనిల్ శ్రీధర్ రెడ్డి రత్నాకర్ రావు జక్కుల తిరుపతి ఎల్లా రాజన్న గంగారం చింత గంగాధర్ అనురాధ సాయి రిజ్వాన్ ప్రతాప్ సన్నిత్ రావు గంగారెడ్డి ప్రణయ్ బాలే చందు వేణు మాధవ్ గాజుల శ్రీనివాస్ ఫాద్ నరేష్ చాంద్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాస్కట్ బాల్ టోర్నమెంట్ కి ఎంపికైన కేజీఆర్ స్కూల్ విద్యార్థిని

**జగిత్యాల,సెప్టెంబర్ 1,ప్రజాజ్యోతి** ః ఇటీవల గద్వాల జిల్లా ఉత్తనూర్ లో



జరిగిన రాష్ట్రస్థాయి బాస్కట్ బాల్ టోర్నమెంట్ లో 75 జూనియర్ ఛాంపియన్ షిప్ టీంకి మెరుగైన ప్రతిభ కనబరిచిన కేజీఆర్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న వడ్డేపల్లి సుధన్వి జాతీయ స్థాయికి ఎంపికయ్యింది. జగిత్యాల జిల్లా నుంచి జాతీయస్థాయికి తమ విద్యార్థి ఎంపిక కావడం ఆనందంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ గంగారెడ్డి విద్యార్థిని అభినందించారు. జాతీయ స్థాయి పోటీలు ఈనెల సెప్టెంబర్ 2 నుంచి 9వ తేది వరకు పంజాబ్ లోని లూథియానా లో జరగనున్నాయి. స్కిర్మీస్ బాస్కట్ బాల్ అకాడమీ ఫౌండర్ ( కిర్మీస్ బాస్కెట్బాల్ అకాడమీ ) శ్రీరామ్, సంపత్, విజ్ఞాన్, ఇచ్చిన కోచింగ్ లో ప్రతిభను కనబరిచి నేషనల్ బాస్కట్ బాల్ టోర్నమెంట్ టీంకు సెలక్ట్ అయ్యానని విద్యార్థిని పేర్కొన్నారు.జగిత్యాల నుంచి సుధన్వి నేషనల్ టోర్నమెంట్ లో పాల్గొననుంది. విద్యార్థి నేషనల్ టోర్నమెంట్ కు ఎంపిక కావడంతో పలువురు అభినందించారు.

## బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**కోరుట్ల సెప్టెంబర్ 01 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
బీహార్ ఎన్నికల సభలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ డిమాండ్ చేశారు.
సోమవారం బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధావేణి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఎర్ర రాజేందర్, చెట్లపల్లి సాగర్, మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్, సీనియర్ పోతుగంటి శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి, ఖచ్చు రమేష్, జాగిలం శంకర్, మామిడి మల్లేశం, మామిడి మల్లేష్ రెడ్డి, శనిగరపు గంగరాజము, చెట్ల నడిపి మల్లయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోసం చేసిన సర్కార్ తో తాడోపేడో తేల్చుకుందాం

**పింఛన్లు పెంచని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం.**

**పెన్షన్లు పెంచే వరకూ పోరాటం ఆగదు**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**



**కోరుట్ల సెప్టెంబర్ 01 ప్రజాజ్యోతి ప్రతినిధిః**
రాష్ట్రంలోని 50, లక్షల పెన్షనర్లను 20, నెలలుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో ఆరోపించారు. అధికారం చేపట్టి 20, నెలలవుతున్నా ఇచ్చిన హామీ అమలు చేయకుండా పెన్షనర్లను మోసం చేస్తున్న ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుందామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 9, న హైదరాబాదులో నిర్వహించే పెన్షనర్ల బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో సోమవారం రోజున జిఎస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన పెన్షనర్ల బహిరంగ నియోజక వర్గ సన్నాహక సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 20, నెలల నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, పెన్షన్ల పెంపు, రేషన్ బియ్యం పెంపు తదితర సంక్షేమ పథకాలకోసం తాను చేసిన పోరాటం, దాని నేపథ్యాలను పేపర్, ఆడియో క్లిప్పింగ్స్ లతో సభకు వివరించి తన పోరాటపటిమను వివరించారు. విపక్షాల అసమర్థత, అధికార కరపక్షం నిర్లక్ష్యంతో పేదల సమస్యలు గుర్తు రావని, హామీలను పట్టించుకోరని మండిపడ్డారు. తను ఎప్పుడూ.. అణగారిన వర్గాల పక్షంలోనే పోరాడుతానన్నారు. ఇక్కడ అన్ని వర్గాల వారికి సేవ చేసే అవకాశం తనకు కలుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ అందరికీ భరోసానిచ్చే బ్రాండ్ అని స్పష్టం చేశారు. ప్రభుత్వం పెన్షనర్ల పట్ల చేస్తున్న మోసాన్ని ఎండగట్టేందుకే బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తున్నామన్నారు. వికలాంగులకు రూ.6000, తో పాటు వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు ఇతర పెన్షన్లన్ని డబుల్ చేసేంతవరకు పోరాటం ఆగదన్నారు. నియోజకవర్ధ వ్యాప్తంగా వికలాంగులు, పెన్ష నర్లందరూ భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా విపక్ష పార్టీ నేతలు, పనులు, పెన్షనర్లు మందకృష్ణ మాదిగను మాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, ఎమ్మార్పీస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్పల్లి లక్ష్మణ్, దయ్యాల హనుమంతు, మాట్ల బుచ్చయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఓడ్నాల శ్రీనివాస్, జంబుకు నర్సయ్య, ఎండి ఫిరోజ్ బాబా, ఓం ప్రకాష్, గట్ల సాయి ప్రసాద్, ఎర్ర నర్సయ్య, అఖిల్ రెడ్డి, రెడ్ల రమేష్, కేరళ శ్రీను, ఓదురి రాజు, గోండు రాజకుమార్, చెన్నారెడ్డి, బుక్కీ లత, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్**



**మెట్ పల్లి, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి:**
నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను చాలా వరకు కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సోమవారం రోజు మెట్ పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన 70 సీసీ కెమెరాలను ఎస్పి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని ప్రతి వీధి, ప్రతి వాణిజ్య కేంద్రం, ప్రతి ముఖ్య కూడలి సీసీ కెమెరాల కనిపిస్తే, నేరాలు అరికట్టే అవకాశం పోలీసులకు లభిస్తుందని అన్నారు. ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాల గుర్తింపు, నిందితుల అరెస్టు, ట్రాఫిక్ నియంత్రణలో మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు.ఈ యొక్క సీసీ కెమెరాల ఏర్పాటులో పోలీస్ శాఖ వారికి సహకరించి త్వరితగతిన ఏర్పాటు చేసినందుకు కృషి చేసిన స్థానికులను జిల్లా ఎస్పీ అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది స్ఫూర్తితో మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గమనించినప్పుడు వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి అట్లూరి రాములు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్, రాజు, పోలీస్ సిబ్బంది, ప్రవేట్ పాఠశాల యాజమాన్య కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలికిన డాక్టర్ పేట భాస్కర్

**కోరుట్ల సెప్టెంబర్ 01 ప్రజాజ్యోతి ప్రతినిధిః** వికలాంగులు చేయూత పెన్షన్ దారుల కోరుట్ల నియోజకవర్గ సమావేశానికి పద్మశ్రీ అవార్డు పొంది మొదటి సారి కోరుట్ల కు ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మార్పీఎస్ అదినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ వికలాంగులతో కలిసి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.సోమవారం కోరుట్ల జి ఎస్ గార్డెన్ లో జరిగిన వికలాంగుల పెన్షన్ పెంచాలని వృద్దులు వితంతువులు ఒంటరి మహిళ హక్కుల సాధనకై సెప్టెంబర్ 9 న హైదరాబాద్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ విజయవంతం కై జరిగిన సన్నాహక సభలో పాల్గొన్న మంద కృష్ణ మాదిగ సుదీర్ఘ ప్రసంగం చేశారు.. భారీ ఎత్తున



వికలాంగులు,మహిళలు పాల్గొన్నారు.

# ప్రజాదండోర న్యూస్ లోగో ప్రారంభించిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

**కోరుట్ల సెప్టెంబర్ 01 ప్రజాజ్యోతి ప్రతినిధిః** సమాభివృద్దే లక్ష్యంగా ప్రయోజనకరమైన అసమానతలు లేని సమాజం వైపు ప్రజాస్వామ్య బద్దంగా ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలబడే సామాన్య ప్రజల గుండె చప్పుడుగా డాక్టర్ పేట భాస్కర్ సారధ్యంలో రానున్న ప్రజాదండోర న్యూస్ తెలుగు దిన పత్రిక లోగో ను సామాజిక ఉద్యమాలకు అగ్రగాుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా




ఆవిష్కరించారు.

సోమవారం కోరుట్ల జి ఎస్ గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ ప్రజాదండోర ప్రతినిధులు పేట భాస్కర్, టైగర్ అలీ నవాబ్ లతో కలిసి లోగో ఆవిష్కరించిన అనంతరం కృష్ణ మాదిగ మాట్లాడుతూ విద్యా వైద్యం ఉద్యోగం వ్యవసాయం కళల రంగాల్లో అనగారిన ప్రజలకు అండగా ప్రజల పక్షాన నిలబడి ఈ పత్రిక కొనసాగాలని ప్రజాదండోర టీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రావిటీ స్కూల్ లో ఘనంగా కుంకుమ పూజలు

**జగిత్యాల, సెప్టెంబర్01, ప్రజాజ్యోతిః** జగిత్యాల పట్టణములోని కృష్ణానగర్ లో గల ద గ్రావిటీ హై స్కూల్ లో పిల్లలు ,మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు పిల్లలకు మంచి విద్య బుద్దులు రావాలని దేశంలో అందరూ సుఖశాంతులతో ఉండాలని విశేష పూజలు నిర్వహించారు కుంకుమ పూజ అనంతరం పిల్లలకు విచ్చేసిన మాతాలకు , పేరెంట్స్ కు పాఠశాల యాజమాన్యం వారు సంప్రదాయ పద్ధతిలో అందరిని ఒకచోట క్రింద కూర్చోబెట్టి అన్నప్రసాద వితరణ చేశారు ఇలా క్రింద కూర్చుని తినడం వలన కలిగే లాభాలను ఆరోగ్య రహస్యలను పాఠశాల కరస్పాండెంట్ టి సంధ్యారాణి వివరించారు ప్రతిరోజు కూడా ఇంటి వద్ద కూడా ఇలా తింటే ఆరోగ్యంగా వుంటారు అని పిల్లలకు వివరించారు పాఠశాల డైరెక్టర్ డా.లక్ష్మి నారాయణ మాట్లాడుతూ తినే అప్పుడు కానీ ఖాళీ సమయంలో గాని సెల్ ఫోన్ ని ఎక్కువగా వాడకుండా ఉండాలని తెలిపారు అలాగే ప్రతినిత్యం



కొంచెం సమయాన్ని ఆరోగ్య రక్షణ నిమిత్తం మెడిటేషన్ , ఎక్సర్సైజ్ లు చేయాలని పిల్లకు వివరంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి సంధ్యా రాణి, డైరెక్టర్ టి లక్ష్మి నారాయణ మరియు పేరెంట్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హరిత విద్యాలయ రేటింగ్ పై అవగాహన కార్యక్రమం




**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు అన్ని మండలాల విద్యాధికారులకు మండలం నుండి ఒక రిసోర్స్ పర్సన్ను స్వచ్ఛ హరిత విద్యాలయం రేటింగ్ పై అవగాహన కార్యక్రమం టీచర్స్ భవన్ నందు నిర్వహించారు.ఇట్టి అవగాహన కార్యక్రమంలో డిఇఓ కె.రాము అవగాహన కల్పిస్తూ యుడైస్ కోడ్ ఉన్న ప్రతి పాఠశాల తప్పకుండా ఎస్ హెచ్విఆర్ యాప్ లో గాని %ంప్రజతీ.వంబఘ్అశీఅ.ద్రశీజ.ఱఅ% లో గాని పాఠశాల ప్రాథమిక సమాచారం ఎంటర్ చేసి అందులో అడిగే 60 ప్రశ్నలకు పాఠశాలలు అమలు చేస్తున్న పరిశుభ్రత అంశాలు మిషన్ లైఫ్ కార్యక్రమాలు సంబంధించిన వాటికి సరిగా సమాచారం ఇచ్చేలా ప్రతి ఒక్క హెచ్ఎం చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనికిగాను ఈ సెప్టెంబర్ నెల 30 వరకు చివరి తేదీ ఆ లోపల అన్నీ పాఠశాలలు ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకొని వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు రాజేష్ ,మహేష్ ఆర్పీలు అభయ్ రాజ్ , అశోక్ కుమారులు వివిధ మండలాల విద్యాధికారులు ఆయా మండలాల రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



**కొడిమ్యాల,సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి):** మండలంలోని పూడూర్,కొడిమ్యాల,హిమ్మత్రావుపేట ఫర్టిలైజర్ దుకాణాలను సోమవారం మండల వ్యవసాయాధికారి జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణాలను సందర్శించి స్టాక్ నిల్వలు,రిజిస్టర్లను పరిశీలించారు.నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామన్నారు.నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ చేసిన ఎరువులు సుమారుగా రూ.7,19,500 అమ్మకాలు జరపకుండా ఉత్తర్వులు జారిచేయడం జరిగిందని తెలిపారు.డీలర్స్ ఎవరైనా ఎరువులతో పాటు వేరే ప్రోడక్ట్స్ కొనమని ఒత్తిడి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**..... అదనపు కలెక్టర్ డి.వేణు**


**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 01:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.



సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లాగలమర్రి గ్రామానికి చెందిన గొర్రె సునీల్ నంది మేడారంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయంలో ఆరవ తరగతిలో సీటు ఖాళీగా ఉన్నందున ఆ సీటు తన కూతురు గొర్రె సమన్వితకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్సి శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని నగరం శాద్ నగర్ కు చెందిన ఎం. శేషగిరి రావు తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదావరిఖని జవహర్ నగర్ కు చెందిన షహీదా బేగం తనకు ఎక్కడైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవకాశం అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన సుంకరి రవీందర్ తన కరెంట్ బిల్లులో ఎస్.రవీందర్ కు ఏ.రవీందర్ అని వస్తుందని తన పేరును మార్పు చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్.ఈ ఎలక్ట్రిసిటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అవకతవకలపై ప్రజావాణిలో ఫిర్యాదు

**కొడిమ్యాల,సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి):** మండలం నల్లగొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో హుండీలపై కప్పు,టికెట్ ధరల పట్టిక నిరంతరం మైక్ లో అనౌన్స్మెంట్ చేయాలని కోరుతూ బోనాల వరుణ్ కుమార్ కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఆలయంలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని,శాశ్వత అర్చకులు విధులకు సక్రమంగా రాకుండా సంతకాలు పెట్టి వెళ్లిపోతున్నారని అన్నారు.దేవాలయానికి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారని గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినపుడు కలెక్టర్ కు ఫిర్యాదు చేసినపుడు మందలించారని తెలిపారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



## మండలస్థాయి చేతిరాత పోటీల ఫలితాలు విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 01, (ప్రజాజ్యోతి):** జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో పారమిత విద్యాసంస్థల సహకారంతో నిర్వహిస్తున్న కరీంనగర్ జిల్లాస్థాయి చేతిరాత పోటీలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ముందుగా మండలస్థాయి చేతిరాత పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థుల జాబితాను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విడుదల చేశారు. కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల నుండి మొత్తం 584 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా ప్రతీ మండలం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థుల చొప్పున మొత్తం 48 మంది విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేశారు. ఈ విద్యార్థులు ఈ నెల 7న పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జరగబోయే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పారమిత పాఠశాల డైరెక్టర్ కె.హన్మంత రావు, చేతిరాత నిపుణుడు దిడ్డి అభినవ్ పాల్గొన్నారు.

## ప్రజావాణికి 269 దరఖాస్తులు

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 01, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 269 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేస్తూ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను సమీక్షించారు. ప్రజావాణిలోని అన్ని పెండింగ్ దరఖాస్తులను వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా అధికారులతో సమావేశం ప్రజావాణి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. 15 సంవత్సరాలు నిండిన బాలికలు, 50 సంవత్సరాలు పైబడిన మహిళలు, దివ్యాంగులను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని డిఆర్డిఓ, మెప్మా పీడీలను ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో చదివే బాలికలను ఈ సంఘాల్లో చేరేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ముఖ గుర్తింపు హాజరును ఉపాధ్యాయుల సాధారణ సెలవులతో సోమవారం నుండి లింక్ చేయాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు అన్ని ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి వసతులు, సౌకర్యాల నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ పరిధిలోని ప్రభుత్వ భవనాలు, స్థలాల వివరాలను సమర్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంలో అర్హులంతా లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు........**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

**: రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 1:** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-09-2025 నుండి 01-10-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. **డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-09-2025 నుండి 01-10-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ )నుండి (ఎఫ్ ) మరియు 22 (2) (ఎ) %ం% ( బి), %ం% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %చీశీ × శ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-09-2025 ఉదయం 6:00 నుండి 01-10- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు

## తప్పుడు వార్తలు రాస్తే అక్రిడేషన్లు రద్దు -పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్-01:** తప్పుడు వార్తలు రాసిన జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నమస్తే తెలంగాణ దినపత్రిక నుండి ముత్తారం మండలానికి అక్రిడిటేషన్ కార్డు పొందిన కే. మల్లేష్ యాదవ్ ప్రస్తుతం విజయ క్రాంతి దినపత్రికకు పనిచేస్తున్నట్లు తెలిసిందని అన్నారు. ఆగస్టు 26న సదరు జర్నలిస్టు విజయ క్రాంతి దినపత్రికలో రాసిన ఖమ్మంపల్లి టూ హైదరాబాద్ , అక్రమ మట్టి రవాణా, కోట్లు సంపాదిస్తున్న స్థానిక నాయకులు అనే వార్త పై రిపోర్టు తెప్పించుకోవడం జరిగిందని అన్నారు. విజయక్రాంతి దినపత్రికలో ప్రచురితమైన వార్త పూర్తి అవాస్తవమని, ఖమ్మం పల్లిలో ప్రభుత్వ భూములలో 650 సిబిఎం మట్టి ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రత్యేక రిపేర్ల కోసం అనుమతితో తరలించడం జరిగిందని, ఎక్కడ కూడా అక్రమ మట్టి రవాణా జరగలేదని, సంబంధిత జర్నలిస్టు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తుల ఫిర్యాదులు అధిక సంఖ్యలో అందించారని కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషన్ కార్డు నిబంధనల ప్రకారం ఒక సంస్థ నుంచి పొందిన అక్రిడిటేషన్ కార్డు వేరే సంస్థకు మారిన నేపథ్యంలో రద్దు అవుతుందని అన్నారు. తప్పుడు వార్తలు ప్రచురిస్తున్న నేపథ్యంలో సంబంధిత జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డు రద్దు చేసి 48 గంటల వ్యవధి లోగా బస్సు పాస్, అక్రిడిటేషన్ కార్డు డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## జిల్లా ఇంచార్జి డి.ఎం.హెచ్.ఓ గా డాక్టర్ వాణి శ్రీ,

**జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గా డాక్టర్ కే.విజయ భాస్కర్**

**పెద్దపల్లి, సెప్టెంబర్-01:** పెద్దపల్లి జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ వి. వాణిశ్రీ బాధ్యతలు స్వీకరించారు. అదే సమయంలో హన్మకొండ నుంచి పదోన్నతి పై వచ్చిన డాక్టర్ కె విజయభాస్కర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారులు సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాద పూర్వకంగా కలిశారు.



# ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి :కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సిరిసిల్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**విద్యాలయం పరిసరాలు పరిశుభ్రం చేయించాలని ఆదేశాలు**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 01 (ప్రజా జ్యోతి ):** ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గదికి వెళ్లారు. ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా, పరిశీలించారు. అనంతరం 6 నుంచి 10 తరగతి గదుల్లోని విద్యార్థుల ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తుండగా, పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆవరణ అంతా మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు.

# సప్తగిరి కాలనీ ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 01, (ప్రజాజ్యోతి) :** సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడి పాఠశాలలను ఖాళీగా ఉన్న స్థానిక ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఖాళీగా ఉన్న సప్తగిరి కాలనీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని ఆధునీకరించారు. ఈ భవనంలో సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహించనున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ భవనాన్ని పరిశీలించారు. ఆధునీకీకరణ పూర్తి పనులు పూర్తయినందున వెంటనే అద్దె భవనంలో కొనసాగుతున్న సప్తగిరి కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఈ ప్రభుత్వ భవనంలోకి మార్చాలని ఆదేశించారు.విశాలంగా ఉన్న ఈ భవనంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, శుక్రవారం సభ నిర్వహించాలని సూచించారు.

# కమానుపూర్ ఎస్ఐ వేధింపుల నుండి రక్షించండి

**-భూతగాదా కేసులో బెదిరింపులు-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు..**



**పెద్దపల్లి జిల్లాప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబరు 1::** న్యాయస్థానం పరిధిలో పెండింగులో ఉన్న భూతగాదా కేసులో జోక్యం చేసుకొని తమను వేధింపులకు గురిచేస్తున్న కమానుపూర్ సబ్ ఇన్సుపెక్టర్ ఆఫ్ పోలీసు కొట్టె ప్రసాద్ నుండి తమను రక్షించాలని కోరుతు బాధితులు సోమవారం కలెక్టరేటులో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన అదనపు కలెక్టరు వేణు పెద్దపల్లి డిసిపితో ఫోనులో మాట్లాడి సమస్యను పరిష్కరించవలసినదిగా సూచించారు. అనంతరం మీడియాతో బాధిత భార్యాభర్తలు గుమ్మడి హైమావతి-శ్రీనివాస్ మాట్లాడుతూ, కమానపూర్ ఎస్ఐ తమ వ్యతిరేక పార్టీతో కుమ్మక్కై మాకు చెందిన ఆస్థులను బలవంతంగా ఇతరులకు కట్టబెట్టాలని చూస్తున్నాడని వాపోయారు. కేసు న్యాయస్థానంలో ఉందని చెప్పినప్పటికీ వినకుండా తమపై దౌర్జన్యం చేసి ఇంటికి తాళం వేసాడని కన్నీళ్ళ పర్యాంతమయ్యారు. ఎస్ఐ వేధింపులను భరించలేక ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, నాపైనే ఫిర్యాదు చేస్తారా అంటూ మరికొంతమందితో కలిసి పొలాన్ని ధ్వంసం చేయించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనతో పెట్టుకుంటే కేసుల్లో ఇరికించి జైలుకు పంపిస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని బాధితులు అదనపు కలెక్టరుకు మొరపెట్టుకున్నారు. తమపొలంలో నిల్వపోసిన ధాన్యాన్ని విక్రయించేలా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయవలసినదిగా అధికారులను వారు కోరారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**మొత్తం 126 దరఖాస్తుల రాక**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 01( ప్రజా జ్యోతి ):** ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల స వ ం ం దా య ం ం లో ని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 126 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 37, హౌసింగ్ శాఖకు 20, డీఆర్డీఓకు 10, జిల్లా విద్యాధికారికి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా ఉపాధి కల్పన అధికారికి 7 చొప్పున, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి 5, ఎస్డీసీ, ఎస్పీ ఆఫీస్ కు 4 చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, సెస్ కార్యాలయానికి 3 చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఏ డీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా ఉద్యానవన అధికారికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఈఈ మిషన్ భగీరథ, సబ్ రిజిస్టర్ సిరిసిల్ల, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ మైనార్టీ ఆఫీస్, ఎంపీడీఓ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపటి వరకు కూలీ సమస్య పరిష్కారం కాకపోతే చలో హైదరాబాద్ ధర్నా చేపడతాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్**



**రాజన్న సిరిసిల్ల ఆగస్ట్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి ):** టెక్స్టైల్ పార్కు కార్మికుల కూలీ పెంచే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి అంటూ కార్మికులు కలెక్టరేట్ ముందు సోమవారం ధర్నా చేపట్టారు జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందించారు కలెక్టర్ వెంటనే స్పందించి యజమాలతో చర్చలు జరిపించి కూలి పెంచే విధంగా చర్యల తీసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడిని ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భూషణం రమేష్ మాట్లాడుతూ రేపటి వరకు కూలి సమస్య పరిష్కారం కాకుంటే బుధవారం రోజున చలో హైదరాబాద్ చేనేత జౌళి శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని తెలిపారు టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ ప్రైవేటు వస్త్రలకు సంబంధించిన కూలి పెంచాలని కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారం 14వ రోజుకు చేరుకుందని తెలిపారు సమ్మెలో భాగంగా కార్మికులందరూ పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు ఇట్టి ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ , జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాముల రమేష్ చంద్ర , గురజాల శ్రీధర్ లు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొని వెంటనే కలెక్టర్ గారు టెక్స్టైల్ పార్క్ కార్మికుల కూలీ పెంచే విధంగా చర్యలు తీసుకొని సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు ఇట్టి ధర్నా కార్యక్రమంలో టెక్స్టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ , కార్యదర్శి కోడం రమణ , జెల్ల సదానందం , దూడం సంపత్ , ఆకు బత్తిని శ్రీకాంత్ , ఆడెపు రవి , సంపత్ , శ్రీనివాస్ , వెంకటేష్ , రంగయ్య , మహేష్ , ఆంజనేయులు , అంబదాస్ , భాస్కర్ , శ్రీధర్ , కనుకయ్య , సత్యనారాయణ , రమేష్ , అంబదాస్ , రాజేష్ , శంకర్ , వేణు , రాజశేఖర్ టెక్స్టైల్ పార్క్ కార్మికులు పాల్గొన్నారు.